www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | బుధవారం | 23 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :05 వేల : 5.00

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారీగా విలేకరులు కావలెను,
9032793832 , 8848667610

# ధరణి దరిద్రం పోనుందా?



- గత సర్కార్ తీసుకొచ్చిన పోర్టల్తో ఎందరికో అన్యాయం
- ఆన్ లైన్ పేరుతో కల్వకుంట్ల ఫ్యామిలీ దందా

- ప్రభుత్వ, అసైన్డ్ భూములు మాయం చేసిన వైనం
- తాము వస్తే 'భూ'మాత తీసుకొస్తామన్న కాంగ్రెస్
- ప్రస్తుతం ధరణిలో మార్పులకు కసరత్తులు..?
- ధరణి పోర్టల్ ను ఎన్ఐసీకి అప్పగించిన ప్రభుత్వం
- కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థతో మూడేళ్లు ఒప్పందం
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం : మంత్రి పొంగులేటి

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ధరణి పోర్టల్ నిర్వాహణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తుంది.. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐఐసీతో ఒప్పందం కుదుర్చుకుంది.

2 లో

# ర్యాలీలోకి దుండగులు

- కార్యకర్తల ముసుగులో కేటుగాళ్లు
- వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు
- బీజేపీ ఎప్పుడూ ప్రజల రక్షణ కోరుతుంది
- గుడి విషయంలో రేవంత్ సర్కార్ విఫలం
- మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్చరిక



2 లో

హైదరాబాద్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు

# సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలపై స్పందించిన టీపీసీసీ చీఫ్



- అనుచరుడు హత్యకు గురికావడంతో ఆవేదనతో మాట్లాడారన్న మహేశ్ కుమార్ గౌడ్
- జీవన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడినట్లు టీపీసీసీ చీఫ్ వెల్లడి
- హంతకుడు పోలీసుల ఎదు లొంగిపోయాడని వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : తన అనుచరుడు హత్యకు గురికావడంతో పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి లోనై పార్టీ గురించి అలా మాట్లాడారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో జీవన్ రెడ్డి సొంత పార్టీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇక పార్టీలో ఉండలేనని వ్యాఖ్యానించారు. మీడియాతో మాట్లాడుతుండగా మహేశ్ కుమార్ గౌడ్ ఫోన్ చేయగా... ఆ కాల్ ను జీవన్ రెడ్డి మధ్యలోనే కట్ చేశారు. జీవన్ రెడ్డి అసంతృప్తిపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.తన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో జీవన్ రెడ్డి సొంత పార్టీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన బాధలో ఉండి ఆవేదన వ్యక్తం చేశారన్నారు. జీవన్ రెడ్డితో తాను ఫోన్లో మాట్లాడానని, ఆ తర్వాత పోలీసులతోనూ మాట్లాడానన్నారు. హత్యకు సంబంధించి సమాచారం తీసుకున్నట్లు తెలిపారు. హంతకుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడని, విచారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగించామన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత నమ్మకం పెంచాలి



హైదరాబాద్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత నమ్మకం పెంచాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. వాటి బ్రాండ్ ఇమేజ్ పెంచాలన్నారు. వైద్య కళాశాలల అనుబంధ బోధనాసుపత్రుల పనితీరుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తూ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, డీఎంఈ ఎన్.వాణి, వివిధ బోధనాసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ బోధనాసుపత్రుల్లో సమస్యలుంటే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని చెప్పారు. వైద్య పరికరాలు దెబ్బతింటే వెంటనే బాగు చేయించాలని, మరమ్మతుల సాకుతో రోగులను బయటకు పంపవద్దని స్పష్టంచేశారు. రోగుల సంఖ్యకు తగినట్లు పరికరాలు ఉండాలని, అవసరమైన ఆసుపత్రులకు కొత్తవి మంజూరు చేయాలని కార్యదర్శికి సూచించారు. కొన్ని మాతా, శిశు ఆరోగ్య కేంద్రాల్లో(ఎంసీహెచ్) స్కానింగ్ కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తోందని.. అవసరమైతే స్కానింగ్ యంత్రాల సంఖ్య పెంచాలన్నారు. ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, భద్రత విషయంలో కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. నిజామాబాద్ ఆసుపత్రి నుంచి బాలుడి కిడ్నాప్ ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రుల్లో రాత్రిపూట భద్రతను మరింత పటిష్ఠం చేయాలన్నారు. నిర్మల్ ప్రభుత్వ దవాఖానాలో అగ్ని ప్రమాదంపై మంత్రి ఆరా తీశారు.

# సొంత ప్రభుత్వంపై కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఆగ్రహం



- శాంతిభద్రతల్లేవని అందరూ చెబుతున్న మాటనే జీవన్ రెడ్డి చెప్పారన్న కేటీఆర్
- పూర్తిస్థాయి హెూంమంత్రి లేకపోవడం వల్లే శాంతిభద్రతల సమస్య అన్న కేటీఆర్
- సమర్థులైన పోలీస్ అధికారులకు స్వేచ్ఛ ఇస్తారని ఆశిస్తున్నానన్న బీఆర్ఎస్ నేత

మిగతా 2 లో..

# ధరణి దరిద్రం పోనుందా..?

హైదరాబాద్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లో అవతవకలు జరిగినట్టు మొదటినుంచి ప్రచారం జరిగింది. వెబ్ పోర్ట్ లను తీసుకొచ్చిన కల్వకుంట్ల ఫ్యామిలీ ప్రభుత్వ, అసైన్డ్ భూములను కొల్లగొట్టిందని అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో పడేస్తామంటూ రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క వంటి ఆ పార్టీ అగ్రనేతలు పలు మీటింగ్ లలో బహిరంగంగానే చెప్పారు. ఎన్నో ఏళ్లగా ఉన్న రికార్డుల్లో ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేటు వ్యక్తుల భూ లెక్కలన్నీ భద్రంగా, క్లీయర్ గా ఉన్నాయి. వాటిని బట్టే ఎవరైనా భూమి కొనుగోలు, అమ్మకాలు చేశారు. కానీ రికార్డుల వ్యవస్థను మార్చేందుకు ఆన్ లైన్ పేరుతో కేసీఆర్ వెబ్ పోర్టల్ తీసుకొచ్చారు. దీని ద్వారా ఎన్నో సమస్యలు, మరెన్నో ఆటంకాలు ఎదురయ్యాయి. ఏళ్లుగా భూమి సాగుచేసుకుంటున్న రైతు పేరు కాకుండా వేరే వారి పేరు ధరణి పోర్టల్ లో చూపిస్తుంది. ఇదేమని అడిగితే దానికి సమాధానం దొరకదు, ఆ సమస్యకు పరిష్కారం అవదు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో కోకొల్లలు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్, బీజేపీలు ధరణిలో అనేక లోపాలు ఉన్నాయి దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. ఆన్ లైన్ పోర్టల్ ను కొంతమంది, కొన్ని వర్గాల కోసమే అప్పటి గవర్నమెంట్ తీసుకొచ్చిందని ఆరోపించారు. వేలాది ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్, లావణ్య పట్టా, ఎండోమెంట్, వర్ఫ్ బోర్డు భూములను బీఆర్ఎస్ నేతలు మాయం చేశారని కాంగ్రెస్ ప్రధానంగా వాదించింది.

**ధరణి వెబ్ పోర్టల్ భూములు మాయం:**

ధరణి పోర్టల్ను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ నేతలు.. భూములు ఆక్రమించుకున్నారంటూ ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. అంతేకాకుండా భూతగాదాలు పెరిగిపోయాయని కోడై కూసింది. వాటికి సంబంధించిన వివాదాలు గుట్టగుట్టలుగా పెండింగ్లో ఉన్నాయని చాలా విమర్శలు వచ్చాయి. ఈ ధరణి పోర్టల్ నిర్వాహణను ప్రైవేటు సంస్థకు ఇవ్వడం ద్వారా ప్రజలకు సంబంధించిన సమాచారానికి గోప్యత లేకుండా పోయిందని.. దీని వల్ల చాలా అక్రమాలకు ధరణి పోర్టల్ కారణమైందంటూ గతంలో ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వం చేసిన పాపాలను తాము తీసివేస్తామని.. కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పింది. బీఆర్ఎస్ సర్కార్ తీసువచ్చిన ధరణి పోర్టల్లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. గత సర్కార్ తీసుకొచ్చిన ధరణితో ఎందరికో అన్యాయం జరిగిందనేది జగమెరిగిన సత్యం. ఆన్ లైన్ పేరుతో కల్వకుంట్ల ఫ్యామిలీ సరికొత్త దందా చేసిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ, అసైన్డ్ భూములు మాయం అయ్యాయని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తు వచ్చారు. ఏళ్లుగా సాగుచేసుకుంటున్న పేద రైతుల నోట్లో మట్టికొట్టారని చెబుతున్నారు. గులాబీ లీడర్లు కొందరు పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని తెలుస్తుంది. ఇందులో కేసీఆర్, కేటీఆర్, హరీశ్, సంతోష్ రావు వంటి కీలక నేతల హస్తం ఉందని కాంగ్రెస్ పార్టీ చర్యలకు ఉపక్రమించింది.

**ఎన్ఎస్ఐసీతో మూడేళ్ల ఒప్పందం:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఐటీ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీటీఎస్ ఎండీతో పాటు పలువురు ఐఏఎస్ లతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ధరణి నిర్వహణను ఎన్ఐసీ, టీజీటీఎస్, సీజీసీ సంస్థలకు



అప్పగించే విషయమై అధ్యయనం చేసిన ఈ కమిటీ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. అందులో భాగంగానే తాజాగా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీ (నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్) కి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు టెరాసిస్ ప్రైవేటు సంస్థ నిర్వహిస్తున్న ధరణి పోర్టల్ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్ఎస్ఐఐసీకి ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ఎన్ఎస్ఐసీతో కీలక ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మూడేళ్ల పాటు ధరణి నిర్వహణ బాధ్యతలను ఎన్ఎస్ఐసీ నిర్వహించనుంది. ఎన్ ? ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతలను పొడిగించనున్నట్లు సర్కార్ వెల్లడించింది. ధరణి సమస్యలు పరిష్కారం దిశగా

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ధరణి పోర్టల్ నిర్వాహణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్గా ఉండేలా నూతన ఆర్వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐఐసీకి బదలాయింపు ప్రక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మారిస్తే ప్రక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టల్లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కారం అయ్యాయి. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న సంబంధించిన దరఖాస్తులే మిగిలిపోయినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

**ధరణి సమస్యల నుంచి ప్రజలకు విముక్తి :**

మంత్రి పొంగులేటి ఇప్పటివరకు విదేశీ సంస్థ టెర్రాసిస్ చేతిలో ఉన్న ధరణి నిర్వహణా బాధ్యతను స్వదేశీ సంస్థ ఎన్ఎస్ఐసీకి అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. త్వరలో ధరణి సమస్యల నుంచి ప్రజలకు పూర్తి విముక్తి కల్పిస్తామని మంత్రి వెల్లడించారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోని పెద్దలు ఎలాంటి ముందు చూపు లేకుండా హడావుడిగా తొందరపాటు నిర్ణయాలతో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొందని పొంగులేటి ఆరోపించారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తాము ఎన్నికల ప్రణాళికలో ధరణి పోర్టల్ ప్రక్షాళన చేపడతామని ప్రకటించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నామని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు విదేశీ కంపెనీ చేతుల్లో ఉన్న తెలంగాణ భూములను కాపాడుకోవడానికి, ఆ కంపెనీ రద్దుకు నిర్ణయించామని మంత్రి తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి తెలంగాణలో భూ రికార్డుల నిర్వహణా బాధ్యతను జాతీయ సమాచార సంస్థ (ఎన్ఐసీ) నిర్వహిస్తుందని ఈ మేరకు ఉత్వర్వులు జారీ చేసినట్లు. పేర్కొన్నారు.

# ర్యాలీలోకి దుండగులు

మొదటిపేజీ తరువాయి చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందని ఈటల అన్నారు. రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు.మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడుల వెనుక ఎవరున్నారో బయటపెట్ట లేదని.. ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్లో ఉన్నావారని స్థానికులు చెబుతున్నారన్నారు. హిందువులు జరిపిన ర్యాలీలో బయటవారు కావాలని చేసిన పనికి భక్తులను చితకబాదారని మండిపడ్డారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సమాజంలో శాంతిని కాంక్షిస్తోందని ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంలేదని స్పష్టం చేశారు. సీఎంకు తమపై ఎందుకంత ద్వేశభావం కలిగి ఉన్నారని ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసిన వారిని పట్టుకోరంటూ మండిపడ్డారు. సీఎంలను మార్చేందుకు మతకలహాలు సృష్టించిన నీచ చరిత్ర కాంగ్రెస్ ది అంటూ విరుచుకుపడ్డారు. మర్రి చెన్నారెడ్డిని దించాలని మతకలహాలు సృష్టించారని.. వందల మంది శవాలపై రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు అనేక ప్రాంతాల్లో బాంబులు పేలాయని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయిన అనంతరం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని చెబుతూ ఇలాంటి ఘటనల పీక నొక్కారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పిన పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని వదిలిపెట్టి.. శాంతియుత ర్యాలీ నిర్వహించిన తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రెచ్చగొట్టే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. ఎంఐఎం పార్టీ కోసం కాకుండా ప్రజాపాలనపై దృష్టి సారించాలని హితువుపలికారు. రక్తపాతాన్ని ఏ మత పెద్దలు ప్రోత్సహించరన్నారు. ఇప్పటికైనా తమపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేసీఆర్ హయాంలో హక్కులను కాలరాశారని.. పోలీసులతో అణిచి వేస్తే అన్ని సమస్యలు పరిష్కారం కావని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

# సొంత ప్రభుత్వంపై కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత కార్యకర్తలకే భరోసా లేదన్న ఆ పార్టీ నేత జీవన్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని గత కొన్ని నెలలుగా అందరూ చెబుతున్న మాటనే ఈరోజు కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి చెప్పారని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హోంమంత్రి లేరని... పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో పూర్తిగా బిజీగా ఉండటంతో శాంతిభద్రతల అమలు కుంటుపడిందని ఆరోపించారు. రాజకీయ పెద్దలు ఇకనైనా విజ్ఞతతో ఆలోచిస్తారని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతలు కాపాడే ప్రాథమిక పనిపై దృష్టి సారించేలా సమర్థులైన పోలీసు అధికారులకు స్వేచ్ఛ ఇస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్య నేపథ్యంలో సొంత పార్టీ ప్రభుత్వంపై జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలకే భరోసా లేదన్నారు. తాను ఎవరికీ భరోసా ఇచ్చే స్థితిలో లేనని వాపోయారు.


# నేడు ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీ

- ఇరుదేశాధినేతల భేటీని నిర్ధారించిన విదేశాంగ శాఖ
- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటన
- బ్రిక్స్ సదస్సు కోసం ఇప్పటికే రష్యా నగరం కజాన్‌లో ఉన్న మోదీ, జిన్‌పింగ్



హైదరాబాద్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : బ్రిక్స్ 16వ శిఖరాగ్ర సదస్సు కోసం రష్యాలోని కజాన్ నగరానికి వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ (బుధవారం) చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక భేటీ కానున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ కీలక పరిణామాన్ని ధృవీకరించింది. ఈ మేరకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియా ప్రకటన చేశారు. లధఖ్‌లో ఎల్ఏసీ వెంబడి పెట్రోలింగ్‌పై ఇరుదేశాల మధ్య అత్యంత కీలకమైన అంగీకారం కుదిరిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. 2019 తర్వాత ఇరు దేశాలకు చెందిన ఈ అగ్రనేతలు ఇద్దరూ పరస్పర ద్వైపాక్షిక భేటీ కానుండడం ఇదే తొలిసారి. 2020లో గాల్వాన్ వ్యాలీ ఘర్షణ తర్వాత వీరిద్దరూ పరస్పర ద్వైపాక్షిక భేటీలో పాల్గొనలేదు. 2022లో బాలిలో జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో, దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన 2023 బ్రిక్స్ సదస్సుల్లో మోదీ, జిన్‌పింగ్ కలిసినప్పటికీ ద్వైపాక్షిక అంశాలపై పెద్దగా చర్చించలేదు. ఈ రెండు సందర్భాల్లోనూ క్లుప్తంగా మాత్రమే మాట్లాడుకున్నారు. 2023 బ్రిక్స్ సదస్సులో సైనిక ప్రతిష్టంభనకు పరిష్కార ప్రయత్నాలను వేగవంతం చేసేందుకు ఇద్దరూ అంగీకరించారు. దీంతో నేటి భేటీలో ఏయే అంశాలపై చర్చించనున్నారనేది ఆసక్తికరంగా మారింది. కాగా మే 2020లో గాల్వాన్ లోయలో భారత్, చైనా బలగాలు తీవ్ర ఘర్షణ పడ్డాయి. ఈ ఘటనలో ఇరువైపులా భారీగా ప్రాణనష్టం జరిగింది. నాటి నుంచి ఇరుదేశాల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. సరిహద్దులో పెట్రోలింగ్‌పై గత నాలుగేళ్లుగా జరుగుతున్న చర్చలకు ఇటీవలే శుభంకార్డు పడింది. పెట్రోలింగ్‌పై ఇరు దేశాలు కీలక అంగీకారానికి వచ్చిన విషయం తెలిసిందే.

# విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి



హత్నూరం,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : విద్యుత్ షాక్ తో యువ రైతు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని నగుల్ దేవుల్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది ఎస్ ఐ సుభాష్ వివరాల ప్రకారము గ్రామానికి చెందిన పడాల దుర్గేశ్ (29) పొలంలో వారికోత మిషన్ నడుస్తుండగా మిషన్ కింద ధాన్యం తీసుకోవాడానికి ట్రాక్టర్ నడుస్తుండగా విద్యుత్ వైర్ కిందకి ఉండడంతో కట్టెతో పైకి లేపుతుంద విద్యుత్ షాక్ గురై మృతి చెందింట్లు ఎస్ ఐ సుభాష్ తెలిపారు. మృతుడికి భార్య కూతురు ఉన్నారు.భార్య లత పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

## పెద్దచేల్మెడ పాఠశాలలను సందర్శించిన ఎం ఈ ఓ భీమ్ సింగ్




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పెద్ద చెల్మెడ లో జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు మండల పరిషత్ ప్రైమర్ స్కూల్ పెద్ద చెల్మెడ పాఠశాలలను మునిపల్లి మండల విద్యాధికారి భీమ్ సింగ్ గారు ఈరోజు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.అదే విదంగా జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పదవ తరగతుల విద్యార్థులను ఉద్దేచించి మాట్లాడుతూ మీ మీద మీకు విద్యార్థులకు ఆత్మ విశ్వాసం ఉండాలని క్రమపద్ధతిలో ఏ రోజు వర్క్ ఆరోజు చేసుకొని కష్టపడి చదివి మండలంలో మొదటి స్థానంలో నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగభూషనం, ఉపాధ్యాయులు సోమలింగం,పెద్దాపురం దుర్గయ్య ఎస్సీ ఎస్ టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కృష్ణకుమారి, సూరజ్, అమ్రమ్మ. రవీందర్ మండల పరిషత్ ప్రైమర్ స్కూల్ పెద్దచేల్మెడ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, కిష్టయ్య లు పాల్గొన్నారు.

## విద్యా బోధన పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

### - మండల విద్యాధికారి. శంకర్





పుల్కల్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని మండల విద్యాధికారి శంకర్ అన్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోని పెద్ద రెడ్డి పేట రాయి పాడు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనకి నిర్వహించారు అనంతరం పాఠశాలలలోని పలు రికార్డులను పరిశీలించారు పలు విద్యార్థులను విద్యా బోధన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందనే ఉద్దేశంతో పలు గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారన్నారు కావున ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా వారికి మెరుగైన విద్య ను అందించడమే కాకుండా అట్టి విద్యార్థులకు పలు రకాల క్రీడలను నేర్పించి విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుండే విధంగా ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు విద్యార్థుల పట్ల ఏ ఒక్క ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

### - జహీరాబాద్ సమీకృత భవన సముదాయాన్ని....
### - వినియోగంలోకి తేవాలని జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి



జహీరాబాద్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : జహీరాబాద్ పట్టణ నడిబొడ్డున 11 కోట్ల ప్రభుత్వం నిధులతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్వెజ్ కమర్షియల్ కాంప్లెక్స్ దుకాణాలను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని కోరుతూ మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు బి అర్ ఎస్ నాయకులు దుకాణాలు పొందిన వారితో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది.. మున్సిపల్ అధికారులు నిర్వహించిన వేలం పాటలో పాల్గొని తాము రుసుమును చెల్లించి 20 నెలలు గడుస్తున్న తమకు దుకాణాలు అప్పజెప్పకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని దుకాణదారులు వాపోయారు.బి అర్ ఎస్ సీనియర్ నాయకుడు నామారవి కిరణ్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల మున్సిపాలిటీకి ప్రతి నెల కిరాయి రూపంలో వచ్చే ఆదాయం కోల్పోవలసి వస్తుందని అన్నారు. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు దుకాణాలను అప్పజెప్పి దీపావళి నుండి వారు అట్టి సమీకృత భవన సముదాయంలో వ్యాపారాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తో విన్నవించడం జరిగింది.. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ రెండు ,మూడు రోజుల్లో దుకాణాలు పొందిన వ్యాపారస్తులతో సమావేశాన్ని నిర్వహిస్తామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు..కార్యక్రమంలో నాయకులు శివప్ప, నరేష్ రెడ్డి ,సందీప్ లబ్ధిదారులు గొల్ల సుభాష్ ,మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### - గుఱ్ఱపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ డిమాండ్



నారాయణఖేడ్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం కిష్టాపూర్, నాగ్దర్, అలీఖాన్ పల్లి రహదారి గుండా రోడ్లపై ఎండబెట్టిన వరిధాన్యం అకాల వర్షానికి తడిసిన విషయం తెలుసుకుని రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షానికి వరిధాన్యం తడిచి మొక్కలు వచ్చే స్థితికి చేరుకుందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులను ఊరిస్తూ గత ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు, రైతు భీమా అందించడం లేదన్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తడిసిన వరిధాన్యాన్ని మద్ధతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ ఎంపీటీసీ ఉప్పరి గుండమ్మ అంజయ్య సాగర్, సర్పంచులు కృష్ణారెడ్డి, రవి, ఉప సర్పంచ్ బాబు నాయక్,బీఆర్ఎస్ నాయకులు చెన్న రెడ్డి, ఆకుల రాములు, గడ్డి ప్రకాష్, బైండ్ల ఇమ్మయ్య, రామ గౌడ్, రవి, రైతులు పాల్గొన్నారు.



## మహిళల శక్తిని అన్ని రంగాలలో చూపించాలి



సదాశివపేట,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ల ట్రైనింగ్ ప్రోగ్రాంలో మంగళవారం నాడు మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పటిల్ మరియు వైస్ చైర్మన్ చింత గోపాల్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధిని పొందుట కొరకు మిషన్ కు సంబంధించిన వివిధ రకాల కోర్సులను ట్రైనర్ చేత శిక్షణ ఇప్పించి, వారందరికీ తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ సొసైటీ నుండి ట్రైనింగ్ అయినా కోర్సులకు సంబంధించిన సర్టిఫికెట్లను ఇప్పించడం జరిగింది. కార్యక్రమంలో చైర్ పర్సన్ శివరాజ్ పాటిల్, వైస్ చైర్ పర్సన్ చింత గోపాల్, ట్రైనర్ పద్మ శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

### - జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు నిజాంపేట్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి విధేయులు జగదీశ్వర చారి గారి జన్మదిన వేడుకలని మాజీ ఎమ్మెల్యే గారి నివాసంలో ఘనంగా నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోతాజా మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జగదీశ్వర చారి, మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, మాజీ సర్పంచ్ సుదర్శన్, టిఆర్ఎస్వి జిల్లా నాయకులు అశోక్ రెడ్డి, నాయకులు శంకర్ నాయక్, సాయి యాదవ్, సర్దార్ నాయక్ దస్తగిరి, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మంగళవారం తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే కి కాలేజీ సిబ్బంది ఘన స్వాగతం పలికి సన్మానించారు. కాలేజీలోని వసతులపై ,అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చర్చించారు.పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అత్యవసరంగా ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.గతంలో మంజూరు అయినా పెడ్డింగ్ పనులు వాటి పురోగతిపై చర్చించి పెండింగ్ పనులు పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు...

## విద్యార్థుల జీవితాలతో చెలగటం అడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్ మెంట్స్ ను స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి

-ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్




సంగారెడ్డి,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ అన్నారు. నిన్న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు ప్రైవేటు యజమాన్యాలు కళాశాలలు బందు పెట్టడం వలన విద్యార్థులు అయోమయంలో పడుతున్నారన్నారు ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వారి యొక్క ప్రభుత్వం ఎందుకు విద్య రంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అని అన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,కుమార్, అభిషేక్, సాయి , రాజ్ కుమార్ దితరులు పాల్గొన్నారు.

---

## ఓటు నమోదు చేసుకోండి

- ఎమ్మెల్సీ అభ్యర్థులు అనంతరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి



రామచంద్రాపురం,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకోవాలని టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మానేరు విద్యా సంస్థలు చైర్మన్ కె.అనంత రెడ్డి, కరీంనగర్ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పి. రాఘవేంద్ర రెడ్డి, పటాన్చెరు, ఓటర్ ఎన్రోల్మెంట్ కాంపెయిన్ లో బాగంగా మంగళవారం రామచంద్రాపురం పట్టణంలోని స్కాలర్స్ స్కూల్ లో ప్రైవేటు విద్యాసంస్థల యజమానులతో సమావేశం నిర్వహించారు. రాబోయే కరీంనగర్ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు పెద్ద సంఖ్యలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, పటాన్చెరు అధ్యక్షుడు సాయితేజ, రాంచంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విలియమ్స్, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

---

## పెండింగులో బిల్లులను వెంటనే విడుదల చేయాలి

-టీపీయూఎస్ ఆధ్వర్యంలో నిరసన



నారాయణఖేడ్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : పెండింగ్ లో ఉన్న డీఏ, పీఆర్సీ ప్రకటన, అన్ని రకాల బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా బాధ్యులు వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ర్యాలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నాలుగు దశ ల ఉద్యమ కార్యాచరణలో భాగంగా పెండింగ్ లో ఉన్న డీఏ, పీఆర్సీ ప్రకటన, అన్ని రకాల బిల్లులను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగసుజాత రాణి, గోవింద్, విజయ్ కుమార్ స్వామి, పర్లాల్, సంతోష, సక్రు నాయక్, రాజ్ కుమార్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## సన్న రకం వరి ధాన్యం పండించిన రైతుకు క్వింటాలుకు 500 బోనస్

- రైతులకు అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు



గుమ్మడిదల,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సన్న వరి ధాన్యాన్ని పండించిన రైతులకు క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు సూచించారు గుమ్మడిదల మండలంలోని కానుకుంట రైతు వేదికలో జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారుల ఆదేశానుసారం మంగళవారం కానుకుంట రైతు వేదికలో రైతులతో వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ వానాకాలం వరి ధాన్యం కొనుగులు కు సంబదించి ప్రభుత్వ నిబంధనలు, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.లు. 500/- బోనస్, ఎఫ్ఏఓ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతులు వెంకటేష గౌడ్, మల్లారెడ్డి, బలారెడ్డి, భిక్షపతి, వెంకటేష్, ఆర్.వెంకటేష్, మహేష్ , రాజు, నర్సిమారెడ్డి, రాజిరెడ్డి, మహేంద్రరెడ్డి, నర్సారెడ్డి, వినోద్, ఐలయ్య, ఏపిఎం శివకుమార్, ఏఈఓ ప్రణవి, సీసీ కృష్ణ, కల్పన, వివోఏ మహేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

## కార్మికులు వేతనాలు అడిగితే కేసులా

- కార్మికుల శ్రమను దోచుకుంటున్న పరిశ్రమ యజమాన్యం
- ఏపీ ఎడిటోరియం పరిశ్రమ యాజమాన్యం బెదిరింపులకు భయపడం
- కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం యాదగిరి



హత్నూర,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : హత్నూర మండలం గ్రామం గుండ్ల మాచినూరు, బోర పట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఏపీ ఏపీటోరియం పరిశ్రమలో అనేక సంవత్సరాలు నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం సరిగా లేక కార్మికులకు స్కేల్ ఇవ్వకుండా కార్మికులకు పర్మనెంట్ చేయకుండా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అడిగిన పాపానికి కార్మికులపై యజమాన్యం కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం కార్మికులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి అన్నారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో ఏపీ ఏపీటోరియం పరిశ్రమలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది.

---

## వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ నియోజకవర్గంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలోని శంకరం పేట్ మండలం కమలాపూర్ గ్రామంలో మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభించిన వరి కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు క్వింటాల్ వరిని కూడా కొనుగోలు చేయలేదన్నారు. కందులు, సోయా, పెసర్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఇప్పటివరకు గింజ కూడా కొనుగోలు చేసిన దాఖలు లేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని రకాల వరిపై రూ. 500 బోనస్ చెల్లించాలని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, అకాల వర్షానికి తడిసిన ప్రతి గింజని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్ నాయక్, జగదీశ్వర్ చారి, నజీబ్, పరిశురాం, నగేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



నిజాంపేట,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : నిజాంపేట మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్లోళ్ల వెంకట్ రెడ్డి తల్లి శకుంతలమ్మ గారు మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, తాజా మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ,మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుర్గారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, మాజీ సర్పంచ్ సంగన్న, శ్యామ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు నారాయణ, పరంధాములు వారి కుటుంబ సభ్యులు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి శివారులోని ఇర్ఫాన్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కిమ్ తదితరులు పాల్గొన్నారు.


## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ చెల్లించాలని డిమాండ్



సంగారెడ్డి కలెక్టరేట్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సాయి భాష ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట బైఠాయించి విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. మూసీ ప్రక్షాళనకు కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమైన ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడం దారుణమన్నారు... వెంటనే రూ.4 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని లేకుంటే ప్రజా భవన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా రీయింబర్స్‌మెంట్‌పై దాటవేస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో చెల్లింపులు అంటూ నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. సర్టిఫికెట్లు, ఫీజు బకాయిలు రాక విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని, ఉద్యోగాలు పొందలేక ఆందోళనకు గురవుతున్నారు.

# చేప పిల్లల పంపిణీ ఎప్పుడో..?

### - సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



సంగారెడ్డి,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : మత్స్యకారుల అభివృద్ధి ధ్యేయంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై చేపపిల్లలను పంపిణీ చేసింది . ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేపపిల్లల పంపిణీ పై ఇంకా సరైన స్పష్టత లేదు ...కొన్ని జిల్లా కేంద్రాలలో 50 శాతం మాత్రమే చేపపిల్లల పంపిణీ చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్న ఆచరణలో మాత్రం లేదు. జులై నెలలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి , చేపపిల్లలను పంపిణీ చేయాల్సి ఉంది . అక్టోబర్ మాసం వచ్చిన చేపపిల్లల ఊసే లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మత్స్యకారులు సంతోషంగా జీవనం ఉండేది ...కాంగ్రెస్ పాలనలో మత్స్యకారుల వర్గానికి అర్థికంగా తీవ్ర అన్యాయం జరుగుతుంది. రాష్ట్రం విడిచి వలసలు పోవాల్సిన పరిస్థి కాంగ్రెస్ పాలనలో వస్తుంది. గత ఏడాది ఇచ్చిన దానిలో 50 శాతం మాత్రమే ఇవ్వడం సబబు కాదు అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డికి లేఖలు రాసినారు. చేపపిల్లల పంపిణీ పథకం కొనసాగింపుపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వకపోవటంతో నీలి నీడలు అలుముకుంటున్నాయన్న అనుమానాలను వ్యక్తం అవుతున్నాయి . చేపపిల్లల మీద ఆధారపడిన సంఘాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.గత ప్రభుత్వం లో 51,46,770 లక్షల చేపపిల్లలను పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో చేపపిల్లల పంపిణీ కార్యక్రమం మొదలవుతుందని సంఘాల నేతలు ఎదురు చూస్తున్నారు. గత ఏడాది తరహాలో పూర్తి స్థాయిలో చేపల పంపిణీ ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు . కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, మురళీ ,విఠల్, సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం హనుమాన్ ఘాట్ 3వ సప్తాహ కార్యక్రమం ముగింపు



రాయికోడ్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని సంగపూర్ శివారులో రామాలయం హనుమాన్ ఘాట్ మందిరంలో మంగళవారం నాడు 7 రోజుల సప్తాహ కార్యక్రమం ముంగింపు కార్యక్రమం జరిగింది 7రోజుల పాటు సప్తాహ కార్యక్రమం ఘనంగా విజయవంతం నిర్వహించడం జరిగింది. మంగళవారం నాడు పండరిపూర్ పండరినాథ్ భక్తుడి ఆధ్వర్యంలో 7 రోజుల పాటు ఆఖండ నామస్మరణ కార్యక్రమం రామాలయం పూజారి అయినా రామ భక్త మహారాజ్ ఆధ్వర్యంలో పల్లకిసేవా భజన కార్యక్రమం రాత్రి 12:00 గంటలకు హారతి ఇచ్చి ముంగింపు చేసారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ గ్రామల భక్తులుఅలాగే రామ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కి సన్మానం సిపిఐ నాయకులు చిరంజీవి




నారాయణఖేడ్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ లో జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ కుమార్ శేట్కర్ కి మర్యాదపూర్వకంగా కలిసి సిపిఐ అధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టి సేల్ నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు నేహ్రు నాయక్ ఉపాధ్యాయులు చందర్ గారు. సామాజిక ఉద్యమకారులు కోటారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బడి బయటి పిల్లలను బడిలో చేర్పించిన సిఆర్పీ అశోక్



జహీరాబాద్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మంగలంలోని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, గదక్ తండా లో గల పాఠశాలలో 2024-25 అకాడమిక్ సంవత్సరములకు సున్నా నమోదు ఉన్నందున మండల విద్య శాఖాధికారి, షేకపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆదేశానుసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శేఖాపూర్ కాంప్లెక్స్ కు చెందిన ఎం.అశోక్ సిఆర్పీ గాధక్ తండాలో ఇంటింటికి వెళ్ళి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి బడి బయట 10 మంది పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించారు. ఇటీవల నూతనంగా నియామకమైన ఉపాధ్యాయురాలుకు ఇట్టి 10 మంది విద్యార్థుల యొక్క పూర్తి వివరాలతో పాఠశాలకు తీసుకెళ్లి అడ్మిషన్ చేయించారు. ఇంకా ఆ గ్రామంలో బడి బయటి 5 మంది పిల్లలు ఉన్నట్లు సమాచారం ఉంది. ఉపాధ్యాయురాలు సహకారంతో సర్వే చేసి వారిని కూడా పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్బంగా ఎం.అశోక్ సిఆర్పీ తెలిపారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### - ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులకు ఇబ్బందులు



నారాయణఖేడ్,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : భారీ వర్షాలు కూర్వడంతో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కల్హేర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో వరి రైతులతో కలిసి మొలకెత్తిన వడ్లను పరీక్షించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం తోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం వర్షం కురవడంతో వరి ధాన్యం తడిసిపోయాయని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వరి రైతులకు 500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిందని అన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ప్రతి మండలాలలో ధర్నా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో అధికారులకు వచ్చిందని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మాజీ ఎంపీటీసీలు మహిపాల్ రెడ్డి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సాయిలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాలను సందర్శించిన ఎంపీడీవో




ఝరాసంగం,అక్టోబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : మండల పరిధిలోని ఈదులపల్లి మరియు గినియార్పల్లి గ్రామాలను ఎంపీడీవో సుధాకర్ సందర్శించారు. గ్రామాల్లో సందర్శించి స్కూళ్లను, అంగన్వాడి సెంటర్ ను ప్లాంటేషన్ పనులను, కమ్యూనిటీ సోప్ ఫిట్స్ స్థలములను, మిషన్ భగీరథ వాటర్ సప్లై నిర్వహణ పై క్షుణ్ణంగా తెలుసుకొని వాటిపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్య్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు.మాజీ సర్పంచ్ లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com